క్లుప్తంగా

వెంకన్నకు విశేషంగా అభిషేకం


వెంకన్నకు అభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు రామానుజమ్

సింహాచలం: వెంకటాద్రిపై కొలువుదీరిన వేంకటేశ్వర స్వామికి శుక్రవారం విశేషంగా అభిషేకం నిర్వహించారు. భక్తులు విశేషంగా తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. లక్ష్మీదేవి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు రామానుజమ్ ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి.

శాకంబరిగా దుర్గమ్మ


శాకంబరి అలంకరణలో దుర్గమ్మ

సింహాచలం: ఎస్.ఆర్‌పురం గ్రామంలో వేంజేసిన కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారు శుక్రవారం శాకంబరి గా దర్శనమిచ్చారు. ఆషాడ మాసం పురస్కరించుకుని అమ్మవారిని పలు రకాల కూరగాయలతో అలంకరించారు. భక్తులు, గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

రైతులకు వరి విత్తనాల పంపిణీ


వరి విత్తనాలు అందిస్తున్న సర్పంచ్ స్వామినాయుడు తదితరులు

సబ్బవరం: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తవ్వవానిపాలెం సర్పంచ్ బోకం స్వామినాయుడు అన్నారు. మండలంలోని తవ్వవానిపాలెం రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వం రాయితీపై అందించిన వరి విత్తనాలను శుక్రవారం ఆయన రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోకం అప్పలనాయుడు,మండల వ్యవసాయ సలహా కమిటీ డైరెక్టర్ బోకం కాసుబాబు,వైస్ సర్పంచ్ వనం దేముడుబాబు,సచివాలయ కన్వీనర్ డెక్కా దేముడుబాబు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లీ బానిసత్వం

- సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు

పెదగంట్యాడ: అదానీ గంగవరం పోర్టులో బానిసత్వం అమలవుతోందని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆరోపించారు. గంగవరం పోర్టు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ ఆస్పత్రి వద్ద చేపట్టిన నిరవధిక నిరసన దీక్షా శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. కార్మికుల పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాస్తా ప్రధాని ప్రదేశ్ గా మారిపోయినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. కార్మికులకు వెంటనే జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే విధుల నుంచి తొలగించిన వారిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలన్నారు. అంతేకాకుండా 29 మంది కార్మికులపై విధించిన ఆంక్షలను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు లోకనాథం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కేఎం శ్రీనివాసరావు, ఎం.రాంబాబు, నమ్మి రమణ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద్ తదితరులు మాట్లాడారు. దీక్షా శిబిరం నుంచి కొత్త గాజువాక, గాజువాక మెయిన్‌రోడ్డు, పాత గాజువాక జంక్షన్ వరకూ కార్మికులు కుటుంబ సభ్యులతో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, జెర్రిపోతుల ముత్యాలు, కొవిరి కోదండరావు, ఎం.రాంబాబు, పల్లేటి పోలయ్య, పితాని భాస్కర్, ఉమ్మిడి అప్పారావు, నొల్లి తాతారావు, వాసుపల్లి ఎల్లాజీ, గంటిపిల్లి అమ్మోరు, మాద అప్పారావు, కదిరి భూలోక రావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ @ 26 వసంతాలు


సింహాద్రి ఎన్టీపీసీ ముఖచిత్రం

- మహారత్న బిరుదు కైవసం
- సేవాకార్యక్రమాల్లోనూ ముందంజ

పరవాడ: ఉమ్మడి విశాఖ జిల్లాకే తలమానికమైన సింహాద్రి ఎన్టీపీసీ పురుడు పోసుకుని శనివారంతో 26 వసంతాలు పూర్తయ్యాయి. దినదిన ప్రవర్ధమానంగా ఎదిగి విద్యుత్ ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచింది. ఈ తరుణంలో 27వ ఏట అడుగుపెట్ట బోతున్న సింహాద్రి ఎన్టీపీసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి యాజమాన్యం ఏర్పాట్లు చేసింది. పరవాడకు అతి సమీపంలో రూ.3,700 కోట్ల వ్యయంతో 3,283 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేశారు. 2007 నుంచి రెండు విడతలుగా రెండు వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి స్థాయికి చేరుకుంది. 500 మంది అధికారులు, 200 మంది శాశ్వత ఉద్యోగులు, 1500 కాంట్రాక్టు కార్మికులతో నాణ్యమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ దేశంలోనే మేటిగా నిలిచి మహారత్న బిరుదును సింహాద్రి ఎన్టీపీసీ సొంతం చేసుకొంది. సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల బొగ్గుతో ఉత్పత్తి చేస్తున్న విద్యుత్‌ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలు వినియోగించుకుంటున్నాయి.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అనకాపల్లి ఎంపీ సత్యవతి (ఫైల్)

సోలార్ ప్లాంట్ అదనపు హంగు

సింహాద్రి ఆధ్వర్యంలో స్థానిక రిజర్వాయర్‌పై రూ.110 కోట్ల వ్యయంతో 25 మెగావాట్ల తేలియాడే సోలార్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేశారు. సోలార్ విద్యుత్ ప్లాంటు సరఫరా చేస్తున్న విద్యుత్‌ను సింహాద్రి తన సొంత అవసరాలకు వినియోగించుకుంటుంది.

- మరో రెండు కూలింగ్ టవర్ల నిర్మాణానికి రెండేళ్ల కిందట సంస్థ శ్రీకారం చుట్టింది. వీటి నిర్మాణానానికి రూ.186 కోట్లు వెచ్చిస్తున్నారు. ఈ పనులు దాదాపు పూర్తికావచ్చాయి.
- ఒడిశాలోని తాల్చేరు నుంచి దిగుమతి చేసుకుంటున్న 30 వేల మెట్రిక్ టన్నుల బొగ్గుతో సింహాద్రి రెండు వేల మెగావాట్ల విద్యుత్పత్తి చేస్తుంది.
- కాలుష్యాన్ని నియంత్రించడానికి వీలుగా కేంద్ర కాలుష్య మండలి సూచన మేరకు ఎఫ్‌జీడి ప్లాంటు ఏర్పాటు చేసింది.


ఎన్టీపీసీ రిజర్వాయర్‌పై నిర్మించిన సోలార్ విద్యుత్ ప్లాంటు

బాలిక సాధికారితకు కృషి

సంస్థ ఆధ్వర్యంలో బాలిక సాధికారిత కోసం ఈ ఏడాది రూ.45 లక్షలు ఖర్చు చేశారు. నిర్వాసిత గ్రామాల నుంచి 125 మంది బాలికలను ఎంపిక చేసి దీపాంజలినగర్ టౌన్‌షిప్ ప్రాంగణంలో వారికి ప్రత్యేక వసతి కల్పించి 6 వారాల పాటు వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వారిలో 10 మందికి టౌన్‌షిప్‌లోని బాలభారతి పబ్లిక్ పాఠశాలలో 6 నుంచి 10 తరగతి వరకు ఉచితంగా చదువు చెప్పిస్తున్నారు. బాలిక సాధికారిత ముగింపు కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి పాల్గొని విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.

నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి చర్యలు



నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, వైద్యం, విద్య వంటి సౌకర్యాలు కల్పిస్తున్నాం. భవిష్యత్‌లో సీఎస్సార్ నిధులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు రూపకల్పన చేస్తున్నాం.

– సంజయ్‌కుమార్‌సిన్హా, ప్రాజెక్టు హెడ్,సింహాద్రి ఎన్టీపీసీ

‘సురక్ష’లో ఉచితంగా 11 సేవలు

ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి

పరవాడ: మండలంలోని పెదముషిడివాడ, కన్నూరు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన జగన న్న సురక్ష కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా పెదముషిడివాడ నుంచి వివిధ ధ్రువపత్రాల కోసం ప్రజల నుంచి 436 దరఖాస్తులు అంద గా కన్నూరు గ్రామంలో 361 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సచివాలయ సిబ్బంది అక్కడికక్కడే సిద్ధం చేసి ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందరికీ లబ్ధి చేకూరాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపకల్పన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు 11 సేవలు ఉచితంగా అందించడానికి సర్కారు చర్యలు చేపట్టిందని చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజలు సంక్షేమ పథకాల కోసం టీడీపీ నాయకుల చుట్టూ ప్రదక్షిణ చేసేవారని నేడు ఆ పరిస్థితులు లేవన్నారు. వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది లబ్ధిదారుడి తలుపుతట్టి వారికి అవసరమైన సర్టిఫికెట్లు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమాల్లో పెందుర్తి నియోజకవర్గ జగనన్న సురక్ష ఇన్‌చార్జి కొటాన రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, మండల జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు, కన్నూరు, పెదముషిడివాడ సర్పంచ్‌లు గొల్లవిల్లి కృష్ణవేణి, పల్లా అప్పారావు నాగమణి, తహసీల్దారు పి.కనకారావు, ఎంపీడీవో వి.హేమసుందరావు, ఈవోఆర్డీ పద్మజ, పెదముషిడివాడ పంచాయతీ కార్యదర్శి ప్రసన్నకుమార్, పార్టీ నాయకులు నందవరపు శ్రీను, పైల అప్పలనాయుడు, మడక సూరిబాబు, రెడ్డి శ్రీను, జి.రవి, కె.సత్యనారాయణ, వై.బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


అప్పారావుకు వివాహ ధ్రువపత్రం అందజేస్తున్న ఎంపీపీ వెంకటపద్మలక్ష్మి తదితరులు

మధ్యాహ్న భోజనం పరిశీలన

పరవాడ: మండలంలోని వాడచీపురుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం పరవాడ ఎంఈవో–2 సాయిశైలజ సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన శాలలో ఉన్న వంటకాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి బోధనపై ఆరా తీశారు. చదువుపై శ్రద్ధ పెట్టి ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలన్నారు. జగనన్న విద్యా కానుక కిట్ల వివరాలను ఆన్‌లైన్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్యామసుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఎంతో మేలు


మాట్లాడుతున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు

సింహాచలం: అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించడానికి జగనన్న సురక్ష కార్యక్రమం దోహదపడుతుందని కార్పొరేటర్ ముమ్మన దేముడు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై శుక్రవారం 95వ వార్డు పరిధిలోని 502 నుంచి 505సచివాలయాల సిబ్బందితో ముమ్మన ప్రత్యేక సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవసరాలను గుర్తించాలని సూచించారు. ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.

వైభవంగా అప్పన్న నిత్య కల్యాణం


పాల్గొన్న ఉభయదాతలు


మాంగల్యధారణ ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శుక్రవారం నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ కల్యాణమండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజ స్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్ఠంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం,జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశా రు. అర్చకులు పెదరాజు తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎమ్మెల్యేపై బురదజల్లడం తగదు


మాట్లాడుతున్న కర్రి బాబు, పాలిశెట్టి సురేష్ రాజ్

సబ్బవరం: మండలంలో జరుగుతున్న భూ ఆక్రమణలను వైఎస్సార్‌సీపీకి, ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌కు ఆపాదిస్తూ బురదజల్లడం సరికాదని వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్, పార్టీ మండల కన్వీనర్ కర్రిబాబు మండిపడ్డారు. మండల కన్వీనర్ కర్రి బాబు నివాసంలో శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుడడంతో ఎమ్మెల్యేపై బురద జల్లే ప్రయత్నంలో భాగంగా ఆరిపాక రెవెన్యూ భూముల్లో కబ్జా జరుగుతుందని ఎల్లో మీడియా పత్రికల్లో కొంతమంది విపక్ష నాయకులు కథనాలు రాయించారన్నారు. దానితో పార్టీకి,స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌కు సంబంధమేంటని మండిపడ్డారు. ఏదైనా సమాచారం అందితే అది నిజమో కాదో సంబంధిత అధికారుల వివరణ తీసుకుని కథనాలు రాస్తే బాగుంటుందన్నారు. ఇకపై పార్టీ ,ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు చెడ్డ పేరు తెచ్చేవిధంగా తప్పుడు వార్తలు రాస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, వైస్ ఎంపీపీ దాడి ఝాన్సీ లక్ష్మీరాణి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మోపాడ అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కాపుశెట్టి శేషుబాబు తదితరులు పాల్గొ న్నారు.

నైపుణ్యాభివృద్ధి కోర్సులు సద్వినియోగం చేసుకోవాలి

మురళీనగర్ (విశాఖ ఉత్తర): ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి కాలేజీల్లో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి కోర్సులను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని టెక్నికల్ ఎడ్యుకేషన్ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె.వెంకటరమణ సూచించారు. విశాఖ పార్లమెంటరీ పరిధిలోని సెమ్స్‌లో ఏర్పాటు చేసిన నైపుణ్యాభివృద్ధి కాలేజీని (స్కిల్ కాలేజీ) జిల్లా టెక్నికల్ ప్రతినిధులు శుక్రవారం సందర్శించారు. ఈ మేరకు కాలేజీలో అమలు చేస్తున్న కోర్సులు, వాటి అమలు తీరును పరిశీలించారు. సెమ్స్ సీఈవో కె.శేతుమాధవన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కమాండర్ గోపీకృష్ణ శివ్వం, మార్కెటింగ్ మేనేజర్ లివింగ్‌స్టన్ ఫ్రాన్సిస్‌లతో స్కిల్ కోర్సులపై ఆయన చర్చించారు. కార్యక్రమంలో డాక్టర్ బీవీ లక్ష్మణరావు, ఎస్ఎల్‌పీ నిపుణుడు ఎస్‌వీఆర్ నాయుడు పాల్గొన్నారు.